# ఎమ్మెల్యే ఆదిమూలం చే సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరణ



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** వరదయ్యపాలెం ఒకటవ సచివాలయం ఆవరణలో ఈఓ బసిరెడ్డి,ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే సంక్షేమ పథకాలపట్టికను,జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్, ప్రస్తుత రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,మాజీ సర్పంచ్ కే.వెంకటయ్య(చిన్న),వైసీపీ మండల కన్వినర్ నాయుడు దయాకర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ హరిబాబురెడ్డి,దామోదర్ రెడ్డి,వినోద్ సమక్షంలో పట్టికను ఆవిష్కరించారు.వరదయ్యపాలెం ఒకటవ సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ(డిబిటీ)ద్వారా 23రకాల సంక్షేమ పథకాల ద్వారా రూ.11,01,76,615/- లు అందించగా,పరోక్ష ప్రయోజనాలు (నాన్ డిబిటి)8 పథకాల ద్వారా రూ. 3,04,36,038/- మొత్తం కలిపి రూ.14,06,12,653/-రూపాయలు అందించారని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు,ఎంఈఓ సరస్వతి,విద్యుత్ శాఖా ఏఈ శివ ప్రసాద్,ఇంచార్జి ఏపిఎం లక్ష్మయ్య,ఏపిఓ భాస్కరయ్య,వార్డు సభ్యులు దొడ్డి సిద్దులయ్య,ఫిరోజ్ ఖాన్,మహిళా పోలీస్ జ్ఞాన ప్రసూన,సచివాలయం కన్వినర్ పీవీ రమేష్,ఏఎంసి డైరెక్టర్ విజయబుజ్జమ్మ,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.


# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

గురువారం | 30 నవంబర్ 2023 | పేజీలు 8




- నత్త నడకతో కాంట్రాక్టర్లకు కాసులు వర్షం
- అటకెక్కిన ఉన్నత పర్యవేక్షణ
- దళారులు పాలవుతున్న స్టీల్, సిమెంట్
- నెర్రలు చీలి వెక్కిరిస్తున్న అరకొర కట్టడాలు
- మన సీఎం ప్రారంభించారు కలెక్టర్ గారు జర చూడండి..

# జగనన్న కాలనీలో.. దోపిడి రాజ్యం!

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఏపీ ప్రజలు మెచ్చిన నాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతులు మీద అట్టహాసంగా ప్రారంభించిన జగనన్న కాలనీలో దోపిడి రాజ్యం సాగుతుంది. ఉన్నతంగా పర్యవేక్షణ లేక విలువైన స్టీలు సిమెంట్ కూడా దళారులు పాలవుతుంది. కొత్త నిర్మాణాలైనా పాతగా మారిపోయి నెర్రలు చీలి నత్త నడకతో కాంట్రాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న సంఘటన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో జగనన్న కాలనీలో చోటు చేసుకుంటుంది. లిమరిన్ని వివరాలు ఒకసారి పరిశీలిస్తే..లి పలువురు లబ్ధిదారులు మేజర్ న్యూస్ కు అందించిన సమాచారం మేరకు. ఉన్నతంగా రాజకీయ నాయకులు, అధికారులు పర్యవేక్ష ణ లేక గృహ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయని, మరో బీడీ కాలనీ కాకూడదని లబ్ధిదారులు ఆవేదనతో జిల్లా కలెక్టర్ స్పందించాలంటూ ఆశగాఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ సిమెంట్, స్టీల్ ఇతర నియోజకవర్గాలకు కారు చౌకగా తరలిపోతున్నాయి, పర్యవేక్షణ చేయాల్సిన శ్రీకాళహస్తి హౌసింగ్ డిపార్ట్మెంట్ అధికారులు నెలవారి మామూళ్లు దండుకొని ప్రభుత్వం ఇచ్చే కమ్మి, సిమెంట్ దళారులకు అమ్ముకొని సొమ్ము చేసుకుని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి. శ్రీ కాళహస్తి నియోజకవర్గంలోని రాజీవ్ నగర్ లొ 1900 మందికి జగనన్న గృహాలు మంజూరు కావడం జరిగింది. అందులో 1200 గృహాలు స్లాబ్లు అయినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు, తొట్టంబేడు మండలం బీడీ కాలనీ , ఉరుందూరు విష్ణు కెమికల్స్ దగ్గర 6000 మందికి జగనన్న గృహాలు లబ్ధిదారులకు మంజూరు కావడం జరిగింది. అందులో 4000 వేలు గృహాలు స్లాపులు పూర్తయినట్లు హౌసింగ్ అధికారులు తెలిపారు, రాజకీయ నాయకులు అధికారు లు అట్టహాసంగా జగనన్న కాలనీలు నిర్మాణాలకు ముఖ్య మంత్రి ద్వారా శంకు స్థాపనలు చేశారు, అప్పటినుండి ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు పర్యవేక్షణ లేని కారణంగా నత్త కన్నా అధ్వానంగా నిర్మాణాలు సాగుతున్నాయి. కాంట్రాక్ట ర్లు ఇదే అదునుగా భావించి ప్రభుత్వం ఇచ్చే స్టీల్ అండ్ సిమెంట్ దళారులకు విక్రయించి నాసిరకమైన సిమెంట్ లతో నిర్మాణాలు సాగిస్తున్నారు, జగనన్న కాలనీలు నిర్మాణాలు పూర్తిగా నాసిరకంగా జరుగుతున్నాయి తోస్తే పడిపోయే గోడలు మధ్యలో పిచ్చి మొక్కలు మొలిసి అరా కోరగా కట్టిన గోడలు చీద్రం అవుతున్నాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు అధికారులు పర్యవేక్షణ పూర్తిగా లేదని అక్కడి ప్రజలు బాహాటంగా చెప్పేస్తున్నారు. శ్రీకాళహస్తి హౌసింగ్ అధికారులు మామూళ్లకు కక్కుర్తి పడి ప్రభుత్వ జగనన్న ఇల్లు నిర్మాణాలు నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారం. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు హౌసింగ్ ఉన్నత అధికారులు స్పందించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుపేదలకు అందించే జగనన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి నిరుపేద లబ్ధిదారులకు అందజేయాలని పలువురు కోరుతున్నారు, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తక్షణం స్పందించి అక్రమాలకు పాల్పడిన హౌసింగ్ అధికారులను సాగనంపి జగనన్న కాలనీలు నిర్మాణాలు నిరంతరం పర్యవేక్షణ చేసి నిరుపేదలకు అందించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు, పేదలు కోరుతున్నారు.

## కోట్లు కాజేశారు
# కల్వర్టు కూల్చేశారు



ఇసుక ట్రిప్పర్లు వల్ల కాగితాల హరిజనవాడ వద్ద కూలిన కల్వర్టు మూడు గ్రామాలకు రాకపోకలకు అంతరాయం

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** జతీయ ప్రకృతి సంపద కోట్లు రూపాయలు కొల్లగొడుతు న్నారు. అడ్డ అదుపు లేకుండా దోచేస్తున్నారు అడిగే వారే లేరు అడ్డుపడే వారు లేరు ఇది అన్యాయం అని అడగడానికి ధైర్యం చేసి ముందుకు వచ్చే వారు కనుమరుగయ్యారు. వాళ్లు చెప్పిందే రేటు వాళ్లు ఎంత చెబితే అంత కట్టే ఇసుక తీసుకురావాల్సిందే లేదంటే పోలీసులతో బెదిరిస్తారు. తిరగబడితే కేసులు పెట్టేస్తారు. గ్రామాలకు గ్రామాలు ఇబ్బంది పడుతున్న ససేమిరాని వారి పనివారు

మిగతా 2 లో

## ఫారమ్ 7 తప్పని తేలితే క్రిమినల్ కేసులు తప్పవు : కలెక్టర్



**తిరుపతి, మేజర్ న్యూస్ :** ఓటు తొలగింపు కోసం తప్పుడు సమాచారంతో ఫారం -7 అందించిన వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ ఎస్ ఆర్ -2024 పై చేపడుతున్న చర్యలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తప్పుగా ఫారమ్ -7 ఓటు తొలగింపుకు ఆన్ ద్వారా దరఖాస్తు చేస్తే ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు 31 ఆర్ పి యాక్ట్ మేరకు క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని, ఎ మొబైల్ / కంప్యూటర్ నుండి తప్పుడు దరఖాస్తు సమర్పించారో ఐ పి అడ్రస్ ఆధారంగా గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి పోలీస్ వ్యవస్థ సిద్దంగా వుందని అన్నారు. ఫారమ్ -7 క్షేత్ర స్థాయి పరిశీలనలో తప్పుగా తేలిన వాటిని సంబంధిత ఆర్. ఓ. లు వెంటనే పోలీస్ శాఖకు అప్పగించాలని సూచించారు. అన్నిరకాల దరఖాస్తులు 3,52,198 అందాయని 7,425 పరిశీలించాల్సి వుందని ఫైనల్ రోల్ ప్రకటన సమయానికి పూర్తిచేస్తామని సూచించారు. డిసెంబర్ 1 నుండి ఇవిఎం లపై అవగాహనా కల్పించడానికి మొబైల్ వాహనాలు నియోజకవర్గాలలో పర్యటించ నున్నాయని తెలిపారు. వీటితోపాటు కలెక్టరేట్ , తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో, ఆర్‌డిఓ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటాయని, ఓటు వేసే విధానం, సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి పురుషోత్తం నాయుడు, సిపిఐ నాగరాజు, వై ఎస్ ఆర్ సి పి చంద్రమౌళి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డిఒ లు శివశంకర్ రెడ్డి, చంద్రముని, తహసిల్దార్లు శిరీష, సుబ్రహ్మణ్యం, ఎన్నికల సెక్షన్ లక్ష్మీపతి, పవన్ పాల్గొన్నారు.

### కోట్లు కాజేశారు
## కల్వర్టు కూల్చేశారు

యదేచ్చగా చేస్తూ ఉంటారు. గ్రామాలు రాకపోకలకు ఇబ్బంది జరిగిన చూసి చూడనట్లు వ్యవహరించాల్సిందే ఇసుక టిప్పర్ ని ఆపే ధైర్యం చేసే వాళ్లు కనిపించరు. గత ఏడాది కూడా కాగితాల హరిజనవాడ సమీపంలో కల్వర్టు కూలిపోయింది, అయినా పట్టించుకోలేదు అప్పట్లో పత్రికలలో కథనాలు

## మొదటి పేజీ తరువాయి

ప్రచురణమైతే ఉన్న బ్రిడ్జిని తీసివేసి నామమాత్రంగా పైపులు వేసి చేతులు దులిపేస్తున్నారు. ఇది తొట్టంబేడు మండలంలో ఇసుక రిచ్ వారు తీరు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు శ్రీకాళహస్తి పట్టణం నుండి పూడి, పెన్నలపాడు, కాగితాల హరిజనవాడకు వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఓ కల్వర్టు ఉంది. ఈ కలవట్టుపై యదేచ్చగా ఇసుక టిప్పర్లు అధిక లద్దుతో తిరుగుతూ ఉంటాయి. మూడు రోజులుగా వర్షాలు కురవడంతో ఆ కలవర్టు టిప్పర్ల దాటికి కూలిపోయింది. దీంతో మూడు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. గత ఏడాది కూడా ఇసుక టిప్పర్ల వల్ల ఈ కలవాటు కూలిపోయింది. నామమాత్రంగా పైపులు వేసి చేతులు దులుపుకోవడంతో మళ్ళీ ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని గ్రామస్తులు వాపోయారు.సంబంధిత అధికారులు స్పందించి ఈ కలవర్టు మరమ్మత్తులు చేపట్టి గ్రామాలకు రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణా ఇసుక టిప్పర్లు వల్ల దెబ్బతిన్న కల్వర్టు

## అబద్ధం చంద్రబాబు మనకి వద్దు.. నిజం జగనే ముద్దు"

**- ఎమ్మెల్సీ కే.ఆర్.జె భరత్**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డు లక్ష్మీపురం,కుప్పం – మండలం మల్లానూరు – పంచాయతీ పొన్నాంగూరు గ్రామంలో "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ వై.కా.పా ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ జే భరత్ పాల్గోన్నారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలను, గ్రామ అభివృద్ధికి మన ప్రభుత్వం చేసిన మేలును ప్రతీగడపకు వివరించే బృహత్తర కార్యక్రమంలో పార్టీ క్యాడర్ అందరూ పాల్గొని విజయవంతం చేసినట్లు ఆయన తెలిపారు.పాలకులు ఏ వర్గాలను ఇన్నాళ్లు వివక్షతో చూశారో.. ఆ వర్గాలే నా వర్గాలు అని చెప్పిన నాయకుడు సీఎం వైయస్ జగన్ అన్నారు.14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు అబద్ధాలతో ప్రజల్ని మోసం చేశారు అన్నారు.కానీ జగన్ ఇచ్చిన మాటని నిలబెట్టుకున్నారు అన్నారు.అందుకే "అబద్ధం చంద్రబాబు మనకి వద్దు.. నిజం జగనే ముద్దు" ఇదే మన నినాదం కావాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ సుదీర్ ,స్టేట్ వన్నికుల క్షత్రియ ఛైర్మన్ వనిత శీను ,మండల కన్వీనర్ మురుగేష్ ,ఎంపీపీ అశ్వని, జడ్పీటీసి సరవణ ,కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కడపల్లి గ్రామంలో చీరల పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలోని కడపల్లి గ్రామంలో ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ సతీమణి దుర్గ కు గ్రామ ప్రజలు సాదర స్వాగతం తెలిపారు.ఆమె ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇళ్లలోని మహిళలకు పసుపు కుంకుమ, చీరను అందించారు, కుప్పం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందిస్తున్నారని రాబోవు ఎన్నికలలో నా భర్త భరత్‌ను మీ యొక్క కుటుంబంలో ఒక సభ్యుడిగా భావించి మీ అందరి ఓట్లను వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అని కోరారు. అనంతరం మాదనపల్లిలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దండపాణి, ఎంపీటీసీ అర్ముగం, చలపతి మరియు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన జయప్రదం చేయండి

**-మహబూబ్ బాషా**



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరుపతి తిరుమల పర్యటనను జయప్రదం చేయాలని రేణిగుంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు పర్యటనతో కార్యకర్తల్లో నూతన ఉత్తేజం నింపుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో వచ్చి చంద్రబాబు నాయుడుకు స్వాగతం పలకాలని కోరారు.

## టిడిపి అధికారంలోకి రావాలని శిరిడీలో ప్రత్యేక పూజలు

**తిరుపతి, మేజర్‌న్యూస్ :** రాబోయే సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన సంయుక్తంగా అధికారంలోకి రావాలని తిరుపతి నియోజవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం షిరిడీలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 35 డివిజన్ కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్ లు మాట్లాడుతూ 2024 ఎన్నికలలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇద్దరి నాయకత్వంలో ఏపీలో అధికారంలోకి రావాలని షిరిడి సాయినాధుని వద్ద ప్రత్యేక పూజలు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం తిరుపతి పార్లమెంట్ టిడిపియువత అధ్యక్షులు ఆర్ జయరామరెడ్డి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్సి శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి చరమ గీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, వైసిపి పాలనపట్ల రాష్ట్రంలోని ప్రజలంతా విసిగెత్తిపోయారన్నారు. రాష్ట్రంలో భూ మాఫియా, లిక్కర్ ఇసుక దందాలు ఎక్కువయ్యాయని, ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు నాయుడు నిర్మించిన రాజధాని లో ఇంతవరకు ఎలాంటి కట్టడాలు కట్టకపోవడం పట్ల రాష్ట్ర ప్రజలు వైసీపీని పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. రాష్ట్రంలో దోపిడీ రాజ్యం కొనసాగుతోందని, మంత్రుల కాడ నుండి కిందిస్థాయి కార్యకర్తల వరకు జేబులు నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు మారుతుందని, మీనిఫెస్టోతో ప్రజల్లో మంచి స్పందన వచ్చిందన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో ఇతర రాష్ట్రాలకు వలసలు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే చంద్రా, ఎస్. వి. ఎమ్. శ్రీధర్, రవి శంకర్ యాదవ్ (సుబ్బు ), రూపేష్ రాయల్, టి. శ్రీను, ప్రకాష్, జగ్గా, శరత్, మని నాయుడు, చంద్ర శేఖర్ రెడ్డి, ముని దేవరాజులు, బాలాజీ నాయుడు మరియు గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- ప్రమాద నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలి : డిఆర్‌ఓ పెంచల కిషోర్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా, నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని డి ఆర్ ఓ పె%శీ%చల కిషోర్ అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో డి ఆర్ ఓ పెంచల కిషోర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి అని తెలిపారు. మోటార్ వాహనాల భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రోడ్డు మరమ్మతులు మరియు సైన్ బోర్డులు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాట్లు చూడాలని అన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డన్ అవర్ మొదటి గంటలోపు వైద్య సహాయం అందించే చర్యలు గుడ్ సమారిటన్ ద్వార చేపట్టడానికి పెద్ద ఎత్తున వాలంటీర్ల్స్ ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్ రెడ్డి, ట్రాఫిక్ డి ఎస్ పి నరసప్ప, ఆర్ అండ్ బి ఇ ఇ శ్రీనివాసులు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మధుసూధన్, నేషనల్ హైవే పిడి వెంకటేశ్వర్లు,ఎన్ హెచ్, డిఇ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయ కుంభాభిషేకంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



**తిరుపతి, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండలం పైపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ పట్టాభి రామాలయ మహా కుంభాభిషేక కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ పాల్గొని పూజలు నిర్వహించారు. బుధవారం గ్రామంలో జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి భాను ప్రసాద్ ఆహ్వానం మేరకు జరిగిన శ్రీ పట్టాభి రామ స్వామి వారి దేవాలయం మహా కుంభాభిషేకానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్‌కు స్వాగతం పలికి స్వామి వారి ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శులు యస్వంత్, ఆనంద్, కలప రవి, టీడీపీ సీనియర్ నాయకులు సోమల సురేష్, తిరుపతి నగర ఉపాధ్యక్షులు పార్దు, నగర కార్యదర్శి కిరణ్ కుమార్, తిరుపతి అర్బన్ అధ్యక్షుడు మంగళం సాయి, చిత్తూరు నగర అధ్యక్షుడు సంతోష్, హరీష్, ఆరని అంజలి జనసేన నాయకులు జనసైనికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భవభూతి రామ చరితం ధర్మవీర ప్రధానమైనది



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భవభూతి రాసిన ఉత్తరం రామ చరితం కరుణ రసభరితమైనది. ధర్మవీర ప్రధానమైనదని ప్రధానవక్త, సంస్కృత విద్యాపీఠం ఆచార్య సూర్యనారాయణ తెలియజేశారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆచార్య జాస్తి సూర్యనారాయణ పేరుతో ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం యస్వీయూ సెనేట్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు శాఖధ్యక్షులు ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీనివాసులురెడ్డి, ఆచార్య దామోదర నాయుడు, ఆచార్య సర్వోత్తమ రావు, డా సునీల్, డా ఆదిశేషయ్య, డా అశోక్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1వ తేది నుండి అరు మండలాలలో పాల సేకరణ - కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జగనన్న పాల వెల్లువలో భాగంగా జిల్లాలో రెండో విడతలో అరు మండలాలలో 103 గ్రామాలలో పాల సేకరణ 2023 డిసెంబర్ 1వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నవరత్నాలలో భాగంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న పాల వెల్లువ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా చిత్తూరు జిల్లాలోని వెంకటగిరి, వి.కోట,రామకుప్పం మరియు శాంతిపురం మండలాలలో పాడి రైతులకు లబ్ధి చేకూరుస్తుందని, ఈ పథకము విస్తరణలో భాగంగా రెండవ విడతలో 6 మండలాలలోని తవణంపల్లె, ఐరాల, బంగారు పాళ్యం, కార్వేటినగరం, నగరి నింద్ర ఇది వరకే ప్రకటించిన 103 గ్రామాల లో 2023 వ సంవత్సరము డిసెంబరు 1 వ తేదీ నుండి పాల సేకరణ ప్రారంభం అవుతుందని, అమూల్ వారు గిట్టుబాటు ధర ను పాడి రైతులకు ఇవ్వడ ము జరుగుతున్నదని,కావున పాడి రైతులందరూ ఆయా గ్రామాలలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమము ద్వారా అమూల్ సంస్థకు పాలు పోసి లాభదాయ కమైన ధర ద్వారా లబ్ధి పొందవలసిందిగా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

## సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ ను అగ్రస్థానంలో నిలిపిన సీఎం జగన్

**- జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్**



**నారాయణవనం, మేజర్‌న్యూస్:** సంక్షేమపథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ని దేశంలోనే అగ్రస్థానంలో నిలుపారని జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్ అన్నారు. గ్రామ సర్పంచ్ సుబ్రమణ్య రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కార్యక్రమం సముదాయం గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పీటిసి కొన్ని సుమన్ కుమార్ పాల్గొని సాయంత్రం మూడు గంటలకు బైపాస్ జంక్షన్ వద్ద వైకాపా పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం సముదాయం గ్రామ సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి కోనేటి సుమన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు 98% శాతం నెరవేర్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షులు సొరకాయలు, సర్పంచులు సుబ్రహ్మణ్యం రెడ్డి, ధర్మ లింగం, శారదా గణేషన్, సింగిల్ విండో అధ్యక్షుడు ఊరప్ప, సింగిల్ విండో డైరెక్టర్ హేమచంద్రారెడ్డి కైలాసకోన ఛైర్మన్ సుబ్రహ్మణ్యం యాదవ్ తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కేసులో వ్యక్తి అరెస్ట్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:**
పుంగనూరు సమీపంలోని డాన్ బాస్కో స్కూల్ వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా అన్నమయ్య జిల్లా కలికిరి మండలం మహల్ కు చెందిన మహేష్ (32) కర్ణాటక నుంచి పది మద్యం బాటిల్లు అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు మంగళవారం రాత్రి పట్టుకున్నారు. ఈ ఘటనపై హెడ్ కానిస్టేబుల్ కేశవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



**గుడిపల్లి మేజర్ న్యూస్:** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నాడు జాబ్ మేళా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డా. జె. లక్ష్మి నారాయణ తెలిపారు. ఈ జాబ్ మేళా కళాశాల ప్లేస్మెంట్ అధికారి నారాయణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారని, చెన్నైకి చెందిన కాల్ మెన్ సర్వీస్ వారు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో 60 మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో 12 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ తెలిపారు. ఎంపికైన వారికి ప్రిన్సిపల్ చైతు మీద నియమక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పార్థసారథి, అధ్యాపకులు గణేష్, పెరుమాళ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమం



**గుడిపాల, మేజర్ న్యూస్**
గుడిపాల మండల కేంద్రంలో సంగమంగళం గ్రామపంచాయతీ నందు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమాన్ని వెలుగు సి సి .లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో మహిళలకు సమాన హక్కు కల్పించాలని మహిళల పట్ల మర్యాదగా నేర్చుకోవాలని, మహిళలు ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ చూపాలని తెలిపారు సమాజంలో స్త్రీలను జరిగే అన్యాయాలను అరికట్టాలని మహిళలకు సూచించారు.స్త్రీలు, పురుషుల సమాన హక్కు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని స్త్రీలకు సమాజంలో గౌరవం ఇవ్వాలని ఆయన తెలిపారు. రక్తహీనత, బాలికల విద్య , పలు అంశాలపై అవగాహన కల్పించారు . ప్రతి ఒక్క మహిళలు చదువుకుంటే సమాజంలో ప్రయోజకులు అవుతారని ఆయన తెలిపారు . సమాజంలో పురుషులు సమానంగా స్త్రీలను గౌరవించాలని ఆయన తెలిపారు .సంఘం సభ్యుల ద్వారా స్త్రీల పట్ల అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు . స్త్రీలకు జరిగే అన్యాయాలను వారి సమాచారాన్ని కోపంగా ఉంచి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని లోకనాథ్ రెడ్డి తెలిపారు. స్త్రీల వ్యతిరేక దినం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని సూచించారు .ఈ కార్యక్రమంలో ,వెలుగు సిసి లోకనాథరెడ్డి ,సంఘమిత్ర సంఘం సభ్యులు ఆశా వర్కర్లు ,మహిళా పోలీస్, ఏఎన్ఎంలు ,అంగన్వాడి ఉపాధ్యాయులు ,సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం

# చిత్తూరు జిల్లా అధ్యక్షులు పిబీ లక్ష్మీప్రసన్నకుమార్



**బంగారుపాలెం, మేజర్ న్యూస్ :** బంగారుపాలెం మండల కేంద్రంలోని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిబి లక్ష్మీ ప్రసన్న ఇంటిదగ్గర జరిగిన కార్యక్రమములో , స్వర్గీయ పీ బాలప్ప గారిని న్యూ ఢిల్లీ లో , పూర్వపుజిల్లా జడ్జి ప్రస్తుతపు రాష్ట్ర బీసీ కమీషన్ మెంబెర్ అయినా ఏం కృష్ణప్ప , ఆంధ్రభవన్ చీఫ్ సెక్యూరిటీఆఫీసర్ డిఎస్పి మహబూబ్ భాషా చేతుల మీదుగా, మహాత్మా జ్యోతిరావు పూలే అవార్డుతో సత్కరించినందున , ఆ అవార్డు అందుకుని వచ్చిన పీబీ లక్ష్మీప్రసన్నకుమార్ గారిని పలువురు దుశ్శాలువులతో ,పూల దండలతో సత్కరించారు, లక్ష్మీప్రసన్నకుమార్ మాట్లాడుతూ తన తండ్రికి ఇంతటి గుర్తింపుని అవార్డుని అందజేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రత్యేకించి జాతీయ పాలఏకరి సంఘం అధ్యక్షులు తిప్పినేని రామదాసప్ప గారికి, స్పోర్ట్స్ కోచ్ భాస్కర్ నాయుడు, తంబళ్లపల్లిమణిగే భాస్కర్ నాయుడు ,కడప జిల్లా సభాపతి వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా గౌరవాధ్యక్షులు మునిరత్నం, రాయలసీమ అధికార ప్రతినిధి బంగారు నారాయణ స్వామి, జిల్లా సలహాదారులు వీర శంకరయ్య, నాగచెంగమనాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవి, నందీశ్వరి, స్వయంభు మొగిలీశ్వర ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ఏంబీ విజయకుమార్, పూతలపట్టు నియోజక వర్గ అధ్యక్షులు కోదండ ,నియోజకవర్గ నాయకులు, మురళి, ఉదయకిరణ్ ,రాజేష్ , ఐరాల సర్పంచ్ పురుషోతం, త్యాగరాజులు , మోహనమూర్తి, రవి,సౌందరరాజ ,మైనారిటీ నాయకులు కాదర్ భాషా, తంబళ్లపల్లి మౌలానా తదితరులు పాల్గొని స్వర్గీయ బాలప్పగారిని స్మరించుకుని ,చేసిన సేవలను కొనియాడారు. తదుపరి లక్ష్మీప్రసన్న కుమార్ మాట్లాడుతూ తనతండ్రి స్వర్గీయ బాలప్పగారు చేసిన సేవలను,పేదవారికి అందించిన చేయూతను , కులం కోసం, సమాజంకోసం చేసిన పోరాటాలను, రైతుల పక్షాన నిలిచి ప్రభుత్వాలతో చేసిన పోరాటాలను సుదీర్ఘంగా వివరించి,స్మరించుకున్నారు. బీసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆకాన్షించారు. ఇపుడు రాష్ట్ర ప్రభుత్వం పాలఏకరి కులంలోని ఉప నామాల ను అన్నిటికీ గుర్తింపుని ఇవ్వడం చాలా సంతోషదాయక మన్నారు, ముఖ్యమంత్రికి జిల్లా సంఘం తరపున అందరూ ముక్తకంఠం తో కృతజ్ఞతలు తెలియజేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన రాజేష్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** పుత్తూరు మార్కెటింగ్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు ఎం రామయ్య కుమార్తె వివాహానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ నేత నూక తోటి రాజేష్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బుధవారం వెదురుకుప్పంలోని రామయ్య స్వగృహంలో జరుగుతున్న వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాజేష్ వెంట వైసీపీ కార్యకర్తలు ఉన్నారు

## మృతులు కుటుంబాలకు సిపాయి'భరోసా'



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన పలువురు వన్నెరెడ్ల కుటుంబాలకు ఎమ్మెల్సీ రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అండగా నిలబడ్డారు. వారికి కుటుంబాలకు నెలకు సరిపడా ఇంటి సరుకులు అందజేసి భరోసాగా నిలిచారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగకు చెందిన వరదారెడ్డి, తొట్టంబేడు మండలం జ్ఞానామకండ్రిగ చెందిన కామాక్షమ్మ ఇటీవల మృతి చెందారు. వీరిరువురి కర్మ క్రియలు బుధవారం జరిగాయి. వారి కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మృతుల కుటుంబాలను పరామర్శించారు. నెలకు సరిపడా 41 రకాలు నిత్యావసర సరుకులను అందజేశారు. వన్నె కుల క్షత్రియ సామాజికవర్గం నేతగా తాను ఎప్పుడూ పేదలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సిపాయితో పాటు నాయకులు గురవారెడ్డి, బత్తిరెడ్డి, భరత్ రెడ్డి, రత్నం రెడ్డి పాల్గొన్నారు.

## యుగంధర్ ను పరామర్శించిన గ్యాస్ రవికుమార్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ ను టిడిపి సీనియర్ నేత గ్యాస్ రవి కుమార్ బుధవారం పరామర్శించారు. యుగంధరకు అందుతున్న వైద్య సేవలను గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకులను కలిసి వారికి ధైర్యం చేకూర్చారు

## జిల్లా విద్యా శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 11 ,12 వ తేదీల్లో కళా ఉత్సవాలు

**కార్వేటి నగరం ( మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న జిల్లా విద్యాశిక్షణ సంస్థ డైట్ లో డిసెంబర్ నెల రెండు రోజులపాటు 11 12 వ తేదీల్లో జిల్లాస్థాయిలో కళా ఉత్సవాలు పోటీలు నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్య సంస్థకు చెందిన అన్ని రకాల పాఠశాల మరియు జూనియర్ కళాశాల9,10,11,12, తరగతులు చదువుతున్న విద్యార్థినిలు పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. 10 కళారూపాలలో గాత్ర సంగీతం, సాంప్రదాయ జానపద సంగీతం సంబంధించి పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం ఇవ్వడం జరుగుతుంది తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాల బోధన సిబ్బంది 9985837519,9492633001,7780229110, సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పున ప్రారంభం అయినా అన్నా క్యాంటీన్



**గుడిపాల, మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయము ఆవరణలో గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన అన్న కాంటీన్ సుబ్రమణ్య నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో సుమారు 15 0మంది భోజనాన్ని ఆస్వాదించారు. పేదల ఆకలి గుర్తించి కడుపు నింపడమే తెలుగుదేశం పార్టీ సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులో నిజం లేదని న్యాయమే గెలిచిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జి జి ఎం ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవ నాయుడు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

**-గృహసారథుల కన్వీనర్**

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**
రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని మండల గృహ సారథుల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం వెదురు కుప్పం సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. అనంతరం వైసిపి జెండాను పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి ఎగురవేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం, సంతబైలు సర్పంచులు శిల్ప, రాజేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు రాధిక, సంత బైలు మాజీ సర్పంచ్ బోడి రెడ్డి పెద్దిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి ప్రజల వద్ద సర్పంచ్ బిక్షాటన

**- మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలనే నినాదంతో సర్పంచ్ ఇంటింటా బిక్షాటన - పంచాయితీ నిధులు ప్రక్కదావ పట్టిందన్న సర్పంచ్ గ్రిట్టా యల్లప్ప**





**గుడిపల్లి మేజర్ న్యూస్:** గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కూడా ప్రజలకు అందజేయలేని పరిస్థితుల్లో సర్పంచులు ఉన్నారంటూ గుడిపల్లి మండలం శెట్టిపల్లి పంచాయతీకి చెందిన సర్పంచ్ గ్రిట్టా యల్లప్ప ప్రభుత్వంపై వినూత్నమైన రీతిలో మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకోవాలి అనే నినాదంతో ఇంటింటా వెళ్లి బిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీలకు రావలసిన నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇతర పథకాలకు నిధులను మళ్లించి పంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ గ్రామ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి ఇంతవరకు పంచాయతీ నిధులు సక్రమంగా అందలేదని, నిధులు లేక గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి కుళాయిలు మరమ్మతులు చేయడానికి తమ సొంత నిధులను వేచిస్తున్నామని తీరా సంవత్సరాలు గడుస్తున్న తాము అప్పులు పాలవుతున్నాము కానీ పంచాయతీ నిధులు తమకు అందడం లేదంటే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం పంచాయతీ నిధులను తమ పథకాలకు ఉపయోగించుకుంటూ గ్రామ అభివృద్ధికి తీరని లోటును చేకూరుస్తున్నారని ఇలా అయితే రాష్ట్రానికి వెన్నుముక లాంటి గ్రామాలు నాశనం అవుతాయని ఆమె తెలిపారు. అందువలన తమ గోడు ప్రభుత్వానికి తెలియాలని ఉద్దేశంతో తమ పంచాయితీలో ప్రతి ఇంటికి వెళ్లి బిక్షాటన చేస్తూ తాము పడుతున్న ఇబ్బందులను ప్రజలకు తెలియపరుస్తూ ,ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలకు చేరవేయాలని ఉద్దేశంతో ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు 84 కుటుంబాలు 7000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారని ఆ డబ్బుతోనే ఓ గ్రామంలో విరిగిపోయిన పైపులను తొలగించి కొత్తవి ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ప్రభుత్వం తమకు ఏమి చేయదని తెలుసుకొని వారి సొంత నిధులతో గ్రామ అభివృద్ధిని చేసుకోవడం అధికార పార్టీకి రాష్ట్ర ముఖ్యమంత్రి కి చెంపపెట్టు లాంటిదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సీఐ, ఎస్ఐ

**- సత్యవేడు సి.ఐ శివకుమార్ రెడ్డి**
**- వరదయ్యపాలెం ఎస్.ఐ నాగార్జున రెడ్డి**
**- వరదయ్యపాలెం హెూంగార్డు సుధీర్ రెడ్డి**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** హత్య జరిగి ఐదు నెలలు దాటిన ఆధారాలు దొరక్క మిస్టరీగా మిగిలిపోయింది అనుకున్న కేసులో దర్యాప్తు జరిపి నేరస్తుని న్యాయస్థానం ముందు నిలబెట్టినందుకు గాను సత్యవేడు సి.ఐ శివ కుమార్ రెడ్డికి, వరదయ్యపాలెం ఎస్ఐ నాగార్జునరెడ్డికి,వరదయ్యపాలెం హెూంగార్డు సుధీర్ రెడ్డికి బుదవారం తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చేతులు మీదుగా ప్రశంస పత్రంను అందించారు. 29:05:2023 తారీఖున సత్యవేడు మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న ఐరన్ స్క్రాబ్ దుకాణంలో మిచల్ రాజ్ అనే వికలాంగుడిని గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి ఆ దుకాణంలోని ఐరన్ ముడి సరుకును కొంత మేరకు నగదును దోచుకెళ్ళిపోయారు,దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులకు ఆధారాలు లభించక ఐదు నెలలు ఆలస్యమైంది! దీంతో ఈ హత్య కేసు దర్యాప్తును సి.ఐ శివకుమార్ రెడ్డి,,వరదయ్యపాలెం ఎస్సై నాగార్జున రెడ్డి బృందానికి అప్పగించారు. ఈ తరుణంలో దర్యాప్తును మొదలుపెట్టిన ఎస్ఐ నాగార్జున రెడ్డి బృందం,వారం రోజుల వ్యవధిలోనే కేసును ఛేదించి,02:11:2023 తారీఖున ఈ హత్యకు పాల్పడ్డ సత్యవేడు హరిజనవాడకు చెందిన గిరి అనే ముద్దాయిని అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించి కీలకమైన ఆధారాలు సేకరించిన హెూంగార్డు సుధీర్ రెడ్డిని అభినందిస్తూ ఎస్పీ సి.ఐ, ఎస్.ఐతో పాటు హెూంగార్డు'కీ' కూడా ప్రశంస పత్రం అందించారు.

## టైటిల్ రీడ్ యాక్ట్‌ను రద్దు చేయాలని న్యాయవాదుల నిరసన

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెంబర్ 27/2023 (టైటిల్ రీడ్ యాక్టు)ను రద్దు చేయాలని పుత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సామాన్య ప్రజలు భూ హక్కు చట్టం న్యాయస్థానం ద్వారా పొందే టైటిల్ రీడ్ హక్కు ను నిర్వీర్యం చేసి, ఈ చట్టం జిల్లా రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం ద్వారా రాజకీయ ప్రలోభాలకు గురిచేస్తూ, న్యాయాన్ని , న్యాయస్థానాలను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆరోపించిన న్యాయవాదులు, ఈ విధానం ద్వారా సామాన్య ప్రజలకు అన్యాయం తప్ప న్యాయం జరగదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవోపై అనురా ఆలోచన చేయకుంటే నవంబర్ 29 నుంచి డిసెంబర్ 8 వరకు తమ విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని వారు తెలిపారు.



## అభివృద్ధి సంక్షేమాలు తిరిగి అమలు కావాలంటే జగన్ సీఎం చేయాలి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**
ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు తిరిగే అమలు కావాలంటే తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేయాలని మండల వైఎస్ఆర్ పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు తెలిపారు. కార్వేటి నగరం మండలం ఎల్ ఆర్ పేట సచివాలయ పరిధిలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పథకాలు ఇచ్చిన ఘనత మన జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రభుత్వం చేయని విధంగా మన ముఖ్యమంత్రి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టరని అందుకే మనం మళ్ళీ ఒకసారి జగన్ మోహన్ రెడ్డి ని సిఎం చేద్దామని పిలుపునిచ్చారు. సింగిల్ విండో అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ అన్ని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇస్తున్నామని గత ప్రభుత్వంలో మాదిరిగా జన్మభూమి కమిటీలు చెపితేనే పథకాలు ఇచ్చేవారని మన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్హులైన వారందరికీ పథకాలు ఇస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జె ఎస్ ఎస్ కన్వీనర్ పురుంధర్, స్థానిక సర్పంచ్ చిన్న ఎంపీటీసీ సభ్యులు మురుగయ్య వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎంపీడీవో మోహన్ మురళి, ఈవోపీఆర్డి లక్ష్మీపతి, సచివాలయ సిబ్బంది, గృహసారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులతోనే దేశ పురోభివృద్ధి సాధ్యం



పెనుమూరు బస్టాండ్ కూడలి వద్ద మానవహారం నిర్వహిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** జాతీయ సేవ జాతీయ సమైక్యతకు శక్తివంతమైన సాధనం కాగలదని పెనుమూరు తహసిల్దార్ కళావతి అన్నారు . బుధవారం పెనుమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే పెనుమూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ కూడలి వద్ద మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను గ్రామీణ జీవితానికి పరిచయం చేయడానికి, తద్వారా దేశ పురోభివృద్ధికి, అభ్యున్నతికి విద్యార్థి సమాజం చేస్తున్న కృషికి చిహ్నంగా ఉంటుందని జాతీయ సేవా పథకం తీసుకరావడం జరిగింది తెలిపారు. అనంతరం కళాశాలప్రిన్సిపల్కే. బాలస ుబ్రమణ్యం రాజు మాట్లాడుతూవిద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధిలోనూ ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్షణం. అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మనవల్ల ఆ పదిమందికీ ప్రయోజనం వుండాలి– లేదా మనవల్ల మరొకరికి మేలు కలగాలి. ఆ విధంగా పరస్పర సహకారంగా, పరోపకారంగా, మంచిగా మెలగటమే సంఘసేవ అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రసాద్, అధ్యాపకులు మురుగన్, ఉమాపతి, కళావతి, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన విజయవంతం చేద్దాం

**- తెలుగుదేశం నేత నరసింహ యాదవ్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి పర్యటన సందర్భంగా రేణిగుంట ఎయిర్ పోర్ట్‌కి భారీగా కార్యకర్తలు ప్రజలు వచ్చి స్వాగతం తెలపాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ పత్రిక విలేకరు సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ కేసులో పూర్తిస్థాయి బెయిల్ రావడంతో 1వతేదీ తిరుమల శ్రీవారి దర్శనం కోసం కుటుంబ సమేతంగా విచ్చేస్తున్న నారా చంద్రబాబునాయుడు గురువారం 30 వతేది సాయంత్రం మూడు గంటల 30 నిమిషాలకు రేణిగుంట ఎయిర్పోర్ట్‌కు చేరుకోనున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అందరూ స్వచ్ఛందంగా ఏర్పోర్ట్ వద్దకు చేరుకుని నారా చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చెంచయ్య నాయుడు నాయుడు, సుధాకర్ రెడ్డి, వినయ్, సాయి, అస్మాత్, వెంకటేష్ చౌదరి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్రైమ్ పోలీస్ కానిస్టేబుల్

**- ఆసుపత్రిలో పరామర్శించిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:**
రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రామచంద్రాపురం మండలం నెత్త కుప్పం పంచాయతీ.. ఎల్వీపురంకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కె.ఎస్.గిరిబాబును తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిబాబుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు తుడా ఛైర్మెన్ సూచించారు. సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు మోహిత్ రెడ్డికి తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గిరిబాబు తండ్రి, వైఎస్ఆర్సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులను మోహిత్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. తిరుపతి క్రైమ్ బ్రాంచ్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న గిరిబాబు సోమవారం రాత్రి బైక్‌లో వెళుతూ మడపం పల్లి వద్ద ప్రమాదానికి గురయ్యారు. మోహిత్ రెడ్డి వెంట కొత్తవేప కుప్పం సర్పంచ్ బోడిరెడ్డి హిమాల్ రెడ్డి ఉన్నారు.

# అవగాహనతో ఎయిడ్స్‌ని అంతమొందించండి




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**
ఎయిడ్స్ వ్యాధి పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, హెచ్ ఐవీ ని అంతముందించేందుకు నివారణకు కృషి కృషి చేయాలని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ భారతి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు3, 8, 9, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి సౌజన్యంతో హెచ్‌ఐవి ఎయిడ్స్ పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ భారతి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విస్తృత పరిశోధనల ద్వారా, సమచార వ్యాప్తి ద్వారా ఈ మహమ్మారికి అడ్డుకట్ట వేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ రెండు అంశాలలో కూడా మహిళా విశ్వవిద్యాలయం ముందంజలో ఉందన్నారు. సేవా భావాన్ని అధ్యాపకులు, విద్యార్థినులు అలవర్చుకుని సమాజాన్ని జాగరూకత చేస్తుందని తెలియజేశారు. అనంతరం, అడిషనల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ అరుణసులోచన మాట్లాడుతూ ప్రభుత్వం ఎయిడ్స్ నివారణకు చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. స్థానిక రుయా హాస్పిటల్ టెక్నికల్ ఆఫీసర్ బాలాజీ, హెచ్.ఐ.వి సోకే విధానం, లక్షణాలు, చికిత్స విధానం, తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్.ఎస్.బ్యూరో కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యావతి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లలిత, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ నీరజ, డాక్టర్ సుజాత, డాక్టర్ కిషోరి, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మళ్లీ... మళ్లీ జగనే మా ముఖ్యమంత్రి



**పులికల్లు సచివాలయంలో డిస్ప్లే బోర్డులను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**
పెనుమూరు మండలం పులికల్లు సచివాలయం వద్ద ( వై నీడ్స్ ఏపీ జగన్) ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం పులికల్లు సచివాలయ కార్యాలయం ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. మన జగన్మోహన్ రెడ్డి మన ఆంధ్రప్రదేశ్ ని ఇంతలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు మన ఆశీర్వాదాలు అందించాలని, మళ్లీ ...మళ్లీ ...జగనే రావాలని కొనియాడారు. సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించి తదుపరి జండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, జడ్పిటిసి జి దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు కారేటి గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీలు కోదండన్, జ్యోతీ స్థానిక సర్పంచ్ మమత తాటిమాకులపల్లి ఎంపీటీసీ శివలింగం, పులికల్లు నరసింహారెడ్డి, కల్వకుంట దొరస్వామి, పూర్ణచంద్రారెడ్డి గంధం ముని, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి...పిలిస్తే పలికే నాయకుడిని ఎన్నుకొందాం

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**

**కుప్పం, మేజర్‌న్యూస్:**
ప్రజలకు అందుబాటులో ఉండి...పిలిస్తే పలికే నాయకుడు భరత్ ను కుప్పం ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ సూచించారు.కుప్పం మున్సిపాలిటీ లోని 3 వ వార్డు 25 వ వార్డు సంబంధించిన లక్ష్మీపురం సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే...కార్యక్రమం స్థానిక వార్డు కౌన్సిలర్లు అరవింద్ , మణి అధర్వంలో నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సచివాలయంలో ప్రజల ముందు




ప్రదర్శించడం జరిగింది. సచివాలయ అభివృద్ధిలో డిబిటి మరియు నాన్ డిప్యూటీ మొత్తం 20,44,85,514 రూపాయలను అందించడం జరిగింది. ఇది మన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేశారు. ఎమ్మెల్సీ భరత్ రానున్నఎన్నికల్లో నన్ను మీ బిడ్డగా అన్నగా తమ్ముడిగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. చైర్మన్ డా. సుధీర్ మాట్లాడుతూ మన స్థానిక ముద్దుబిడ్డ భరత్ నీ మనకు అందుబాటులో ఉండి నిత్యం మనతో మమేకమై అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తాడు ఇటువంటి నాయకుడిని మనము కచ్చితంగా ఎన్నుకోవాలని భరత్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన స్థానిక వార్డు కౌన్సిలర్ అరవింద్,మణిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగన్న, మోహన్ రాం,సోము,సయ్యద్ అలీ, మునిరాజ్,రాజకుమార్, గణపతి, జడ్పీటీసీ శరవణ,వార్డ్ ఇంచార్జ్ సి.పి.మనోహర్ సచివాలయ కన్వీనర్లు, ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్, కో. కన్వీనర్ జయశంకర్,వైసీపీ లీడర్లు, వివిధహోదలో ఉన్న నాయకులు, లబ్ధిదారులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యశ్వంత్ రెడ్డి హిల్స్ నూతన అపార్ట్మెంట్ భూమి పూజ

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తి పట్టణం కొండమిట్టలో యశ్వంత్ రెడ్డి హిల్స్ నూతన అపార్ట్మెంట్ నిర్మాణ భూమి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు, ఎమ్మెల్యేకి డాక్టర్ పర్వత రెడ్డి, యశ్వంత్ రెడ్డి పుష్పగుచ్చంతో కేరళ మేళం మధ్యన ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తారక శ్రీనివాసులు, ముత్యాల పార్థసారథి, రెడ్డి శేఖర్, ఉత్తరాజి శరవణ, లీలా, శ్రీవారి సురేష్, శివకుమార్ యాదవ్, అరవింద్ రెడ్డి, జి విజయ్ కుమార్ రెడ్డి, మందల బాలాజీ, పెరుమాళ్, దీపిక, రవి తదితరులు పాల్గొన్నారు.



# కుప్పం అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం

**- ఎమ్మెల్సీ కంచర్ల కు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ సవాల్**

**కుప్పం, మేజర్‌న్యూస్:**
కుప్పం నియోజకవర్గం అభివృద్ధిపై తాము ఎప్పుడు బహిరంగ చర్చికి సిద్ధంగా ఉన్నామని కుప్పం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ స్పష్టం చేశారు. టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పర్యటిస్తూ కామెంట్స్ కు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ దీటుగా సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితువు పలికారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కుప్పం నియోజకవర్గం కు ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబు ఓడితే గాని టీడీపీ వాళ్లకు జ్ఞానోదయం కలగదని ఆయన అన్నారు. 35 ఏళ్ల పాలనలో కుప్పంకి చంద్రబాబు ఏం చేశారని ప్రశ్నించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఏ వార్డులోనైనా అభివృద్ధిలో కానీ సంక్షేమంలో కానీ ఏ వేదికపైన అయినా సరే డిబేట్‌కు రావడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.



# మై ఫస్ట్ ఓటు జనసేన

**- జనసేన పార్టీ నేత కొట్టే సాయి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**
శ్రీకాళహస్తి నియోజకవర్గం యువత తమ మొదటి ఓటు జనసేన పార్టీకి వేయాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో అభ్యర్థిస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీకాళహస్తి నియోజకవర్గం పలు ప్రాంతాల్లో పర్యటించి, కొత్త ఓటర్లును గుర్తించి వారికి ఓట్ల నమోదు చేయడం జరిగింది.
ఈ కార్యక్రమం జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి అద్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతకు ప్రజాస్వామ్యానికి ఓటు యొక్క ఆవశ్యకతను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆలోచనలను వివరిస్తూ యువత మొదటి ఓటు జనసేన పార్టీ కి వేసే విధంగా యువతకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, మాధవమహేష్, సునీత, జానీ, చిరంజీవి, నారాయణ, రాఘవ ,లోకేష్, రాంమోహన్, నవీన్, చంద్ర, గోపి, నటరాజ్, జై చంద్ర, ధనుష్ జనసైనికులు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి కృషి చేయాలి : డిసిసి అధ్యక్షులు భాస్కర్ పిలుపు

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:**
రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ పిలుపునిచ్చారు. చిత్తూరు జిల్లా పార్లమెంటు నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో పూతలపట్టు నియోజకవర్గంలోని తవణంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధనకార్యదర్శి ఆర్.బాబు ఆధ్యక్షతన మహిళా నేత రాణి యాదవ్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి వాటి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ విచ్చేసి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైపల్యాలను ఎండగడుతూ, ఎప్పటికప్పుడు ప్రచారం ద్వారా కాంగ్రెస్ పార్టీ విజయాలకు వినియోగించుకుని పార్టీకి అండగా నిలవాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పూతలపట్టు నియోజకవర్గ కన్వీనర్ ఆర్.బాబు మాట్లాడుతూ పార్టీ నాయకుల సహకారంతో కృషిచేసి పార్టీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడపేరు చిట్టి బాబు మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసెందుకు మనందరం కంకణ బద్దులు కావాలని, ఆ దశగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నడుంబించాలన్నారు. ఈ సందర్భంగా నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళలను పార్టీ కండువానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఏపి.పరదేశి, విక్టోరియా, వెంకటేష్, ప్రతిమ, చిత్తూరు కన్వీనర్ పి. ప్రభాకర్, జీడీ నెల్లూరు కన్వీనర్ నారాయణ స్వామి, మండల స్థాయి నాయకులు రాజేంద్ర యాదవ్, నాగరాజ నాయుడు, చిట్టీబాబు, హుమేష్, చిన్నా పాల్గొన్నారు.



## పూర్తి బాధ్యతలు చేపట్టిన తహసిల్దారు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం తహసీల్దారుగా జయంత్ కుమార్ బుధవారం పూర్తి బాధ్యతలను చేపట్టారు. వెదురుకుప్పం ఇన్చార్జి తాసిల్దారుగా కార్వేటినగరం తహసీల్దారు రవికుమార్ వ్యవహరించేవారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జయంత్ కుమార్‌కు తహసిల్దారుగా పూర్తి బాధ్యతలు అప్పగించడంతో జయంతి కుమార్ పూర్తి బాధ్యతలను చేపట్టారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన చెప్పారు. ప్రజలు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

## కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలి

**- అలిపిరి శ్రీవారి పాదాల చెంత ఆర్కాట్ కృష్ణప్రసాద్ ప్రత్యేక పూజలు**



కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని
కొబ్బరికాయలు కొడుతున్న ఆర్కాట్ కృష్ణ ప్రసాద్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ శ్రీవారిని వేడుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ డాక్టర్ తోట చంద్రశేఖర్ ఆశీస్సులతో బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ అద్వర్యంలో బుధవారం అలిపిరి శ్రీవారి పాదాల చెంత 101 కొబ్బరికాయలు కొట్టు కెసిఆర్ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు తెలంగాణలో జరుగునున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పాటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాలని, శ్రీవారి పాదాల చెంత కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి హైదరాబాద్ వెళ్లి నగరంలో స్థిరపడి ప్రజానీకం, బంగారు తెలంగాణకు కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి ఓటు వెయ్యాలన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ సాధించాలంటే కెసిఆర్ మళ్ళీ రావాలని కోరారు.

## స్విమ్స్ ఐసిటిసికి ఎన్ఏబిఎల్ అవార్డు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్, టెస్టింగ్ సెంటర్ (హెచ్.ఐ.వి టెస్టింగ్ ల్యాబ్) (ఐ.సి.టి.సి) కి 'నేషనల్ అక్రిడిటేషన్ బోర్డు ఫర్ టెస్టింగ్, క్యాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్'(ఎన్.ఏ.బి.ఎల్.) క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెడికల్ (ఎంట్రీ లెవెల్) టెస్టింగ్ ల్యాబ్స్ న్యూఢిల్లీ వారు నవంబర్ 20వ తేదీన ఆన్ లైన్ ద్వారా అవార్డును అందించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. బుధవారం అవార్డు అందుకున్న స్విమ్స్ సిబ్బందిని ఉపకులపతి ఆర్ వి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఒ కోటిరెడ్డి, ఐసిటిసి టెక్నికల్ ఆఫీసర్ అర్చన, కౌన్సిలర్ వేంకటేశ్వర్లు, టెక్నిషియన్ వంశీకృష్ణ, ఫణీ పాల్గొన్నారు.



### ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహా ఏర్పాటుకు

# మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేత

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు పట్టణంలో స్మారక విశిష్ట సేవలకు గుర్తుగా దివంగత, గౌరవ భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని మీ దయతో పరిశీలించి, అవసరమైన అనుమతులు ఇవ్వాలని అబ్దుల్ కలాం ట్రస్ట్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్ కు బుధవారం నాడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు అయూబ్ ఖాన్ మాట్లాడుతూ, మన జననం సాధారణమైనదే కావచ్చు. కానీ మన మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేలా ఉండాలి. అంతరిక్షంలోకి అనేక ప్రయోగాలను సాధించడానికి మరియు అంతరిక్ష పరిశోధన యొక్క పోటీ రంగంలో భారత్ ను



మొత్తం ప్రపంచంలోనే గుర్తింపు పొందిన దేశంగా తీసుకు రావడానికి అబ్దుల్ కలాం శాస్త్రవేత్తగా అందించిన సేవలను, భారతదేశంలోని ప్రతి పౌరుని యొక్క ప్రాథమిక కర్తవ్యమని అందులో భాగంగానే పుంగనూరు నందు అబ్దుల్ కలాం విగ్రహాన్ని త్వరలోనే ఏర్పాటు చేసేందుకు మా ట్రస్ట్ సభ్యులు నిర్ణయించి కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి మన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపీ. మిథున్ రెడ్డి వారి సలహా సూచనలతో వారి సహకారంతో ఈ కార్యక్రమంకు శ్రీకారం చుట్టాము. అందులో భాగంగా గత వారం ఎమ్మార్వో కు వినతిపత్రం అందజేశామని అలాగే నేడు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశామని అందుకు ఆయన స్పందిస్తూ అబ్దుల్ కలాం గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా మంచి నిర్ణయం అని కమిటీ సభ్యులను అభినందించారు. పుంగనూరు పట్టణంలో నిర్ణయించిన స్థలములను పరిశీలించి కౌన్సిల్ సభ్యుల ద్వార ఏర్పాటుకు అనుమతులు తెలియజెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం కమిటీ సభ్యులు టి.పి.ఎస్ నాగరాజా, తల్లా శ్రీనివాసులు, సాల్వారాజు సతీష్ కుమార్ పాల్గొన్నారు.

## క్యాన్సర్ పై అవగాహన అవసరం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**



ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులపై మహిళలు అవగాహన పెంచుకోవాలని, ముఖ్యంగా మహిళలు క్యాన్సర్ పై అవగాహన అవసరమని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి అన్నారు. ఆరోగ్య సంరక్షణ కార్యకలాపంలో భాగంగా యూనివర్సిటీ హెల్త్ సెంటర్, యూనిట్ నేషనల్ సంస్కృత యూనివర్సిటీ, శ్రీవెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ సహకారంతో బుధవారం యూనివర్సిటీ క్యాంపస్ లో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన కల్పించి స్క్రీనింగ్ పరీక్షలు చేపట్టారు. ఇందులో రొమ్ము, బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివిధ రకాల క్యాన్సర్లపై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రర్, ఎన్ ఎస్ యు ప్రొఫెసర్.ఆర్.జె.రామశ్రీ మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన కల్పించేందుకు మొట్టమొదటిసారి విశ్వవిద్యాలయంలో నిరసిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలను అందరూ ప్రోత్సహించాలని కోరారు. కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజీ, చీఫ్ స్పీకర్ డాక్టర్.జి.అనూష మాట్లాడుతూ వివిధ రకాల క్యాన్సర్ల నివారణ గుర్తింపు చికిత్స ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్రొఫెసర్ రాధాగోవింద త్రిపాఠి, డీన్-విద్యార్థి సంక్షేమం డా.ఎ.చందులాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డా.ఎస్.వైష్ణవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.రాజశేఖర్, మేనేజర్, స్వికర్ వైద్యాధికారి డా.పి.శ్వేత, వైద్యాధికారి డా.బి.బాలదాత్రేయ పాల్గొన్నారు. క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు మొత్తం 60 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

## ఓటర్ల జాబితా అక్రమాలపై తెలుగుదేశం నాయకులు కలెక్టర్ కు వినతి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్)** గంగాధర నెల్లూరు నియోజకవర్గం బాధ్యులు మరియు అభ్యర్థి థామస్ ఆదేశాలు మేరకు ఓటర్ వెరిఫికేషన్ లో జరుగుతున్న అవకతవకల్ని అంటే టీడీపీ సానుభూతి పరుల ఓటర్లు ను తీసివేయుట, డూప్లికేట్ ఓటర్లను, డెత్ ఓటర్లు ను, మరియు ఫేక్ ఓట్లను నిర్మూలించక పోవుట, వగైరా విషయాలుపై త్వరితిగాతిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ థామస్ తరపున రెప్రెసెంటేషన్ చిత్తూర్ కలెక్టర్ సమర్పించిన ఎం థామస్ సోదరుడు నిధి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురసాల కిషన్ చంద్ మరియు గిరీష్ రెడ్డి.

## దొంగ ఓట్లు తొలగించండి

**- టీడీపీ నాయకులు వినతి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలంలో సుమారు 2500 దొంగ ఓట్లు ఉన్నాయని, వాటిని ఓటర్ల జాబితా నుంచి వెంటనే తొలగించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ బాషా డిమాండ్ చేశారు. పార్టీ నేతలతో కలిసి తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శిరీషా ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పల్లినేని సుబ్రమణ్యం నాయుడు మాట్లాడుతూ చనిపోయిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్లు వెంటనే తొలగించాలన్నారు. అదేవిధంగా డబుల్ ఎంట్రీ ఓట్లు, జీవో ఇంటి నెంబర్ తో ఉన్న దొంగ ఓట్లు తీసివేయాలన్నారు. ఆ మేరకు ఓట్లకు సంబంధించిన జాబితాను ఏఈఆర్వోకు అందించారు. దొంగ ఓట్లు తొలగించకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల దొంగ ఓట్లు ఉన్నాయని అధికారులు స్పందించి వెంటనే వీటిని తొలగించి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు రమేష్ రెడ్డి, తుడా మాజీ డైరెక్టర్ బాలకృష్ణమూర్తి, తొండవాడ టీడీపీ నాయకుడు మోహన్ రెడ్డి (బుజ్జి) మాజీ చంద్రగిరి పట్టణాధ్యక్షుడు సక్కూరి ధనుంజయ రెడ్డి, చంద్రగిరి టీడీపీ పట్టణాధ్యక్షుడు సునీల్, యువత అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం నాయకుడు మృతి పట్ల నియోజకవర్గించే డాక్టర్ థామస్ సంతాపం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మండలం, అన్నూరు పంచాయతీ, అల్లాగుంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్బు మృతదేహానికి గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ థామస్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి ఎనలేని కృషి చేశారని వీరి సేవలు మరో లేవన్నారు, వీరి మృతి పట్ల పార్టీకి తీరని లోటు అన్నారు. అదే గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందు వారి కుటుంబాలకు వెళ్లి ప్రవీణ్ కుటుంబ, మండల ఎసి సెల్ అధ్యక్షులు కరుణాకరన్, పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మీరు వెంట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగ్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి జనార్ధన్ రాజు, మాజీ డి ఎల్ డి ఏ చైర్మన్ తిరుమల నాథ్, చిత్తూరు జిల్లా రైతు పార్లమెంట్ నియోజకవర్గ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరాజు, బీసీ నాయకులు రవి యాదవ్, హేమంత్ రెడ్డి, నిధి, మనోవా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తాం

**: చిత్తూరు ఎంపి రెడ్డెప్ప వెల్లడి**



**పలమనేరు, మేజర్‌న్యూస్:** న్యాయవాదుల సమస్యలు పరిష్కరిస్తానని చిత్తూరు ఎంపీ రెడ్డప్ప తెలిపారుపలమనేరు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని న్యాయవాదులకు బార్ అసోసియేషన్ సమస్య ల పాటు వారికి అన్ని విధంగా పరిష్కరిస్తానని తెలిపారు .అలాగే పలమనేరు కోర్టు బస్సెంటరు తోపాటు ఆర్ ఓ ఆర్ ప్లాంట్ ఏడు లక్షలు 50 వేల రూపాయలు విలువ చేసేవి మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.చిత్తూరు ఎంపి రెడ్డప్ప పలమనేరు కోర్ట్ నూతన భవనాన్ని పరిశీలించారు. ఎంపి మాట్లాడుతూ కోర్టు ముందర మెయిన్ రోడ్‌లో ప్రజల కోసం రెండు బస్సు సెంటర్లు నియమిస్తామని అలాగే న్యాయవాదులకు ఆర్ ఓ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కోర్ట్‌లో లైబ్రరీని ఏర్పాటు చేస్తామన్నారు. లైబ్రరీ కీ కావాల్సిన పుస్తకాలను బైరెడ్డి పల్లి కి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది కె జి కృష్ణమూర్తి కొని ఇస్తామన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు గురించి అడుగగా ఎంపీపీ సంఘం జిల్లా అధ్యక్షుడు మొగశాల రెడ్డెప్ప మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎ పి పి రంజిత్ షా, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్ష్మి పతి , కార్యదర్శి భర్కత్, సీనియర్ న్యాయవాదులు పరమశివప్ప, ఇస్మాయిల్, మోహన్ రెడ్డి, ఇర్శాద్ ఆలీ ఖాన్, రెడ్డప్ప, భాస్కర్, రవి తదతరులు పాల్గొన్నారు.

## వర్షాలకు హెల్ప్ లైన్ ఏర్పాటు

**: కమిషనర్ హరిత**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల నేపథ్యంలో నగర పరిధిలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల సౌకర్యార్థం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ హరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ మూడో తేదీ వరకు భారీ వర్షాల కారణంగా నగర పాలక సంస్థ ముందస్తు చర్యల్లో భాగంగా కార్పొరేషన్ కార్యాలయంలో 0877-2256766 హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని, దీనితో పాటు 24 గంటలు సహాయ చర్యలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ హెల్ప్ లైన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను అధికారులకు అందించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలందరూ తమ ప్రాంతంలోని సమస్యలను హెల్ప్ లైన్‌కు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## సిఆర్‌సి స్థాయి సమావేశం ప్రారంభం

**పలమనేరు, మేజర్ న్యూస్:** జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు మండలం లోని ప్రాథమిక, సి ఆర్ సి స్థాయి సమావేశాలు రెండు రోజులలో భాగంగా బుధవారం సి ఆర్ సి కేంద్రాలలో ప్రారంభించారు అలాగే యు పి స్థాయి సిఆర్‌సిలో కొన్ని మండలాలకు ఒక వేదికలో ఒక్కో సబ్జెక్టులో సమావేశం నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారిని పి లీలారాణి, సి.బాలసుందరం సూచించారు.అలాగే పలమనేరు,గంగవరం, బైరెడ్డిపల్లిపై తెలిపిన 3 మండలాల ఉపాధ్యాయులు 29,30తేదీన కేటాయించిన తేదీలలో హాజరు అవుతారని తెలిపారు. సిఆర్‌సి సమావేశాల ఉద్దేశాలను,విలువైన సలహాలు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఆర్‌సి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

**- నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలి**
**- అత్యుత్సాహం ప్రదర్శిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవు**
**- సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి**
**- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి**



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల దృష్ట్యా శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, ఇప్పటినుంచి అందరం సిద్ధంగా ఉండాలని, ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా ఎలాంటి అలసత్వం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి అధికారులకు దిశ నిర్దేశం చేశారు. బుధవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం లోని సవేరా కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, అందరం ఇప్పటి నుండే సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ముందుగానే సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆ ప్రాంతాలను సెక్టార్‌ల ప్రకారం విభజించి ప్రత్యేక అధికారులను నియమించి, అక్కడ అనుసరించవలసిన కార్యాచరణ గురించి అధికారులకు దిశానిర్దేశం చేసారు. ఎస్‌హెచ్‌ఓలు విధిగా ప్రతిరోజు తమ పరిధిలోని ఏదో ఒక గ్రామాన్ని సందర్శించి గ్రామసభలు సమావేశాలు ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్, మహిళా సంబంధిత నేరాలు, దొంగతనాలు, గ్రూప్ తగాదాలు వంటి వాటిపై అవగాహన కల్పించి, చైతన్యవంతులను చేయాలన్నారు. సైబర్ క్రైమ్ బారిన పడిన భాదితులే కాకుండా భాదితుల బంధువులు లేదా తెలిసిన వారు కూడా మౌనం వీడి మోసపోయాం అని గ్రహించిన తక్షణమే సైబర్ హెల్ప్ లైన్ 1930 కు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ కి జిల్లా పోలీస్ వాట్సప్ నెంబర్ 80999 99977,, సైబర్ మిత్ర 9121211100 నెంబర్ కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్షలో అదనపు ఎస్పీలు వెంకట్రావు కులశేఖర్, విమల కుమారి, ఎస్ఈబి రాజేంద్ర, ఎస్బి డిఎస్పి గిరిధర, జిల్లాలోని డీఎస్పీలు, సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్సీ



**కుప్పం, మేజర్ న్యూస్:** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడును మాజీ ఎమ్మెల్సీ, శాంతిపురం టీడీపీ నేత గౌనివారి శ్రీనివాసులు బుధవారం కలిశారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ పై విడుదలైన చంద్రబాబును కుప్పం టీడీపీ నేతలు తరపున గౌనివారి శ్రీనివాసులు బుధవారం హైదరాబాదులో చంద్రబాబును కలిశారు.

## 2024 ఎన్నికలలో వైయస్సార్సీపీని ఆశీర్వదించండి

**- ఎమ్మెల్యే ఎన్.వెంకటే గౌడ**



**పలమనేరు, మేజర్ న్యూస్:** 2024 ఎన్నికలలో మరోసారి వైయస్సార్సీపీని ఆశీర్వదించండని పలమనేరు శాసనసభ్యులు ఎన్.వెంకటే గౌడ ప్రజలను కోరారు.బుధవారం పలమనేరు మున్సిపాలిటీలోని టి.ఎస్ అగ్రహారం సచివాలయ పరిధిలోని 18వ వార్డు నందు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించి 562 గృహాలను సందర్శించారు.ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా ? లేదా అని ఆడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్దిని బుక్ లెట్ ద్వారా వివరించారు . గ్రామాల్లో నా దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వెంటనే పరిష్కరించాలని సూచించారు.. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లోనూ ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి సుధాకర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రహీం ఖాన్ రవి జెసిఎస్ కన్వీనర్ కోదండరామయ్య, గంగమ్మ గుడి డైరెక్టర్ రెడ్డప్ప రెడ్డితో పాటు సచివాలయం కన్వీనర్లు కోఆప్షన్ నెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాణిపాకం నక్షత్రవనంలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ప్రత్యేక పూజలు



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో ఉన్న నక్షత్రం వనం నందు కార్తీక మాసం సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు , ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ ఎ.మోహన్ రెడ్డి ఆలయ ఈ.వో ఎ. వెంకటేశులు చేతులు మీదుగా ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, తర్వాత శాసనసభ్యులు 100 అడుగుల రోడ్డు కు ఇరువైపుల వివిధ రకాల మొక్కలు నాటడం, తర్వాత దేవస్థానం అతిథి గృహం నందు శాసనసభ్యులు చైర్మెన్ ఈవో చేతులు మీదగా దేవస్థానంలో పనిచేయు సిబ్బంది అందరికీ 2023వ వార్షిక బ్రహ్మోత్సవాల వస్త్రాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ విశ్వనాథరెడ్డి, ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీల్లో ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంతర్ జిల్లాలు ఆర్చరీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ది స్కూల్ విద్యార్థులు కె.లోహిత రెడ్డి, ఎస్. పార్థివ్ ను కరస్పాండెంట్ జనార్ధన్ రావు జె పవార్ బుదవారం అభినందిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి విలువిద్యకు గుర్తింపు వుందని, దీనిని భవిష్యత్ తరాలు వారు మరచి పోకూడదు అని అన్నారు. 67వ ఎ.పి.ఎస్. జి. ఎఫ్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి ఆర్చరీ టోర్నమెంట్, పార్వతి పురం, మన్యం జిల్లాలో నిర్వహించిన అండర్ 14 పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌లో కె. లోహిత రెడ్డి, ఎస్. పార్థివ్ లు బ్రోంజ్ మెడల్స్ కైవవసం చేసుకున్నారు అని అన్నారు. 20 మీ దూరంలో సిల్వర్, 30 మీ దూరంలో బ్రొంజ్ మెడల్ సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ పి. విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## యువతను వెలుగులోకి తెచ్చేందుకే ఆడుదాం..ఆంధ్ర

**- అధికారుల సమీక్షా సమావేశంలో ఎంపీడీఓ రమేష్‌బాబు**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** యువతను క్రీడల వైపు రాణించాలని, వారి క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా శారీరక ధృఢత్వాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎంపీడీఓ రమేష్‌బాబు తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండలం పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందితో ఆడుదాం...ఆంధ్రపై సమీక్ష నిర్వహించారు. 15 ఏళ్లు దాటిన ప్రతి యువత ఈ క్రీడా సంబరంలో భాగస్వామ్యులను చేయాలని పిలుపునిచ్చారు. సచివాలయాల వారీగా నిర్వహించే ఈపోటీల్లో రాష్ట్ర ప్రభుత్వం క్రీడా బహుమతులను కూడా అందిస్తుందన్నారు. ఇప్పటికే యువత రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిందని, సచివాలయం సిబ్బంది సమన్వయంతో ఎక్కువగా యువత ఈ క్రీడల్లో పాల్గొనేలా చొర వ చూపాలన్నారు. గ్రామాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ఈ ఆడుదాం..ఆంధ్ర కార్యక్రమం అద్భుత వేదికగా నిలుస్తాదన్నారు. డిసెంబర్ 15వ తేది లోపు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరింత సమాచారం కోసం దగ్గరలోని సచివాలయంలో సిబ్బందిని సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో పరిపాలనాధికారి పిచ్చిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాళ్ళబుదుగురులో టిడిపి పార్టీ నూతన కార్యాలయం ప్రారంభం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాళ్ళబూదుగూరు మేజర్ గ్రామపంచాయతీ లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయాన్ని నేడు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పలువురు ముఖ్య నేతలు కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి టిడిపి పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ మండల మాజీ పార్టీ అధ్యక్షులు గుంజార్లపల్లి సర్పంచ్ విజయరామరెడ్డి, కార్యదర్శి నాగరాజు,డాక్టర్ సురేష్ బాబు, రాళ్ళబూదుగూరు క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ ఎస్ మని, చంద్రశేఖర్, ఉదయ్ కుమార్, బసవరాజు, జయరాజు, కుమార్, వాజిద్, సబ్బు,రమేష్, కలీముల్లా, గోవిందరాజులు,గోపాల్, మురళి,మనోహర్,బాబు,రామప్ప, సురేష్ బాబు, రఘుపతి,జయరా,కేశవులు, రుద్రప్ప, పుష్ప నారాయణస్వామి, శకుంతల శ్రీనివాసులు, అనసూయ, సుగుణమ్మ, కళావతి, శ్యామలమ్మ మంజు భార్గవి, పలువురు ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్ :**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని గిరిజన. గురుకుల పాఠశాలలో బుధవారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై వైద్య సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా పాల్గొని మాట్లాతూ ఎయిడ్స్ ఎలా వస్తుంది దానికి నివారణ ఏంటి టిబి ఎలా వస్తుంది దాని నివారణ గురించి వివరించారు. ఏ ఆర్ టి మందులు గురించి వివరించారు. టిబి, హెచ్ఐవి కి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఇస్తారని తెలిపారు. ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థుల కెరియర్, నైపుణ్యాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు కోకిల, ప్రసన్న, సుకన్య, కృష్ణ, దుర్గాప్రసాద్, శ్యామల, అనితాశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకగా పద్మావతీనగర్ నడివీధి గంగమ్మ జాతర

### సారె అందజేసిన తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి



**మంగళం మేజర్ న్యూస్**

తిరుపతి అర్బన్ మండలం మంగళం క్వార్టర్స్ పంచాయతీ పరిధిలో పద్మావతీ నగర్ లో నడివీధి గంగమ్మ జాతర అత్యంత వేడుకగా నిర్వహిస్తున్నారు. బుధవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సారె సమర్పించారు. అంతకుముందు గ్రామ ప్రజలు మోహిత్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. పసుపు, కుంకుమ, పట్టువస్త్రాలు పూలమాలతో కూడిన సారెను మోహిత్ రెడ్డి తలపై పెట్టుకొని ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకొచ్చారు. ఆలయ అర్చకులు సారేను స్వీకరించారు. అమ్మవారిని సారెతో అలంకరించారు. అనంతరం మోహిత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మోహిత్ రెడ్డిని ఘనంగా సత్కరించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. మంగళం క్వార్టర్స్ పద్మావతీ నగర్ లో కొలువై ఉన్న నడివీది గంగమ్మ తల్లి జాతర సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు, అభినందనలు అన్నారు. అమ్మలుగన్న అమ్మ ఈ గంగమ్మ తల్లి దీవెనలు మనందరిపై ఉందన్నారు. మనందరికీ సుఖసంతోషాల్ని ప్రసాదించాలని ఆ తల్లిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పంచాయతీ ప్రెసిడెంట్ హరికృష్ణ, సర్పంచ్ రాంబాబు, ఉప సర్పంచ్ రమేష్ బాబు, ఎంపిటిసి లక్ష్మి, వార్డు మెంబర్లు, శరత్ యాదవ్, సురేషు, ప్రసాద్, చక్రపాణి, సుబ్రహ్మణ్యం, చిరంజీవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరకాశి రెస్క్యూ ఆపరేషన్ లో శ్రీసిటీ బి-రోలెక్స్ పరిశ్రమ కీలక భాగస్వామ్యం

**శ్రీసిటీ,మేజర్ న్యూస్**

ప్రశంశనీయ సమిష్టి కృషి ఫలితంగా, ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారీ సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు మంగళవారం రాత్రి సురక్షితంగా బయటపడిన సంఘటన దేశమంతటా సంతోషం నింపింది. క్లిష్టమైన సవాళ్లతో 17 రోజుల పాటు అవిశ్రాంతంగా సాగిన పలు సంస్థల సంయుక్త సహాయక చర్యల్లో శ్రీసిటీలోని బి-రోలెక్స్ పరిశ్రమ కీలకమైన సాంకేతిక సహకారం అందించింది. రెస్క్యూ పనులు సాగుతున్న కీలక దశలో నవంబర్ 25న డ్రిల్లింగ్ యంత్రం విరిగి ముందుకు కదలక సిబ్బంది పలు ఇబ్బందులు ఎదుర్కొన్న తరుణంలో, తగు పరిష్కారం కోసం పర్యవేక్షక అధికారులు డిఆర్డిఓ మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డిని కోరగా, ఆయన వివిధ నిపుణుల ఏజెన్సీలను సంప్రదించారు. ఆయన పిలుపుకు వెంటనే స్పందించిన బి-రోలెక్స్ మేనేజింగ్ డైరెక్టర్ వై. శ్రీనివాస్ రెడ్డి, డ్రిల్లింగ్ కు పరిష్కార మార్గంగా ప్లాస్మా ఆధారిత కట్టింగ్‌ను అత్యంత ప్రభావవంతమైన పద్ధతిగా ప్రతిపాదించారు. అలాగే మూడు గంటల వ్యవధిలోనే రెండు పోర్టబుల్ ప్లాస్మా



కట్టింగ్ మెషీన్‌లను బి-రోలెక్స్ సిద్ధం చేసింది. వీటితో పాటు, ప్లాస్మా కట్టర్లను వినియోగించే పరిశ్రమకు చెందిన ముగ్గురు సభ్యుల నిపుణుల బృందాన్ని (సంతోష్ కుమార్, అజయ్ షా, నాగరాజు) ఘటన స్థలానికి పంపారు. ప్లాస్మా కట్టర్‌లతో పాటు నిపుణుల బృందాన్ని పంపడానికి ప్రభుత్వం ప్రత్యేక ఇండియన్ ఎయిర్ ఫోర్స్ విమానాన్ని ఏర్పాటు చేసింది. విజయవంతంగా కట్టర్ నిపుణులు పైప్‌లైన్‌ను సిద్ధం చేసి, కొన్ని గంటల వ్యవధిలో సహాయక చర్యలకు అడ్డుపడిన యంత్రపు ముక్కలను తొలగించారు. వేగంగా స్పందించడంతో పాటు సహాయక చర్యలకు నిపుణుల బృందాన్ని పంపిన బి-రోలెక్స్ ఎండీ శ్రీనివాస్ రెడ్డిని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభినందించారు. శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబంలో బి-రోలెక్స్ భాగం కావడం గర్వంగా ఉందన్న ఆయన, రెస్క్యూ ఆపరేషన్ కీలక సమయంలో తగు సహాయాన్ని అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బి-రోలెక్స్ సమకూర్చిన ప్లాస్మా కట్టింగ్ మెషీన్ లు, సహాయక చర్యల్లో ముఖ్యమైన అడ్డంకిని అధిగమించడంలో మరియు 800 మి.మీ వ్యాసం కలిగిన పైపును ముందుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించింది. సహాయక చర్యలు పర్యవేక్షించిన భాస్కర్ కుల్బే మరియు ఉత్తరాఖండ్ ప్రభుత్వ ఇతర సీనియర్ అధికారులు, తన వినూత్న ఆలోచనలతో వేగంగా స్పందించి సాయమందించిన శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత ఆరు సంవత్సరాలుగా శ్రీసిటీలో వున్న స్వదేశీ పరిశ్రమ బి-రోలెక్స్, ఇంజనీరింగ్ విభాగంలో ఎంతో ప్రత్యేకత కలిగి ఉంది. ఉత్తరకాశి రెస్క్యూ ఆపరేషన్ లో కంపెనీ అందించిన విశేష సహకారం, సంక్షోభ సమయాల్లో సూచించిన పరిష్కార మార్గాలు దాని ప్రాధాన్యతను స్పష్టం చేశాయి.

## శ్రీసిటీని సందర్శించిన మలేషియా కాన్సుల్ జనరల్

### - వ్యాపార అవకాశాల అన్వేషణ ధ్యేయంగా సాగిన పర్యటన

**శ్రీసిటీ,మేజర్ న్యూస్**

శ్రీసిటీ పారిశ్రామికవాడ గురించి ప్రత్యక్షంగా తెలుసుకోవడం, వ్యాపార సామర్థ్యాన్ని అంచనా వేయడం, పెట్టుబడి అవకాశాలను అన్వేషించడం ధ్యేయంగా చెన్నైలోని మలేషియా కాన్సుల్ జనరల్ శరవణ కుమార్ కుమారవాసగం, ట్రేడ్ కమీషనర్ వాన్ అహ్మద్ తార్మిజీ వాన్ ఇద్రిస్ తో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్ ఆయనకు సాదర స్వాగతం పలుకగా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) శివశంకర్ పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. మెగా ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధిలో కాన్సుల్ జనరల్ పర్యటనకు ఎంతో ప్రాముఖ్యత ఉందంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఈ రకమైన పర్యటనలు, రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మలేషియా నుండి పెట్టుబడులకు మార్గం సుగమం చేస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సందర్శన ఏర్పాటు పట్ల శ్రీసిటీ యాజమాన్యానికి కాన్సుల్ జనరల్ కృతజ్ఞతలు తెలిపారు. అద్భుతమైన పర్యావరణ వ్యవస్థతో కూడిన మంచి పారిశ్రామికవాడగా శ్రీసిటీని అయన ప్రశంసించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి ఉన్న మలేషియా కంపెనీలకు శ్రీసిటీని సిఫార్సు చేస్తానని చెప్పారు. శ్రీసిటీలోని వ్యాపారానుకూల వాతావరణం, ఇక్కడ అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రోత్సాహకాలను నిశితంగా పరిశీలించిన శరవణ కుమార్ కుమారవాసగం, శ్రీసిటీ ప్రతినిధులతో సమావేశమై వివిధ అంశాలను తెలుసుకోవడానికి ఆసక్తిని కనబరిచారు. ఆయన సందేహాలను నివృత్తి చేస్తూ పలు వివరాలను అందచేశారు. అనంతరం



ఆయన శ్రీసిటీ పరిసరాలను నేరుగా వీక్షించారు. పెట్టుబడి గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాముఖ్యతను కాన్సుల్ జనరల్ సందర్శన మరోసారి నిర్ధారిస్తున్నాయి. ఆయన నిశిత పరిశీలన, ఆసక్తి, శ్రీసిటీతో మలేసియా వ్యాపార రంగం యొక్క భవిష్యత్ భాగస్వామ్యం, సహకారాల అవకాశాన్ని సూచిస్తున్నది.

## నీతి కథలు బాల్యాన్ని తీర్చిదిద్దుతాయి



**పలమనేరు మేజర్ న్యూస్**

నీతి కథలు బాల్యాన్ని తీర్చిదిద్దుతాయని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు పేర్కొన్నారు. బుధవారం బెంగుళూరుకు చెందిన జాయినింగ్ ద డౌట్స్" సంస్థ సహకారంతో పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి మండలాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో రెండులక్షల రూపాయల విలువ చిసే గ్రంధాలయ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పిల్లల చేత రోజూ ఒక కథ చదివించడం గానీ, కథ చెప్పడం కానీ చేయడం ద్వారా పిల్లలో పఠనాభిరుచి పెరుగుతుందన్నారు.. జాయినింగ్ ద డౌట్స్ సంస్థ అధినేత ధనంజయ మూట్లాడుతూ... పిల్లల చదువుకు ఎన్ని లక్షల రూపాయలియినా వెచ్చించడానికి కృషి చేస్తామన్నారు. ఆ కార్యక్రమంలో మూడు మండలాల విద్యాశాఖాధికారులు సాయిలీల, లీలారాణి, బాలసుందరం.. వేణుగోపాల్ రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ధనంజయను, తులసినాథంనాయుడు లను బైరెడ్డిపల్లి మండల విద్యా శాఖ అధికారిని సాయి లీల ఘనంగా సత్కరించారు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

# రోడ్లపై తట్ట మట్టైనా వేయని వైసీపీ ప్రభుత్వం

**- శ్రమదానంతో రోడ్లను మనమే బాగు చేసుకుందాం...!**

**- ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**

**శాంతిపురం, మేజర్ న్యూస్:** గుంతలుగా మారిన రోడ్లపై తట్టాడు మట్టిని వేయని వైసిపి ప్రభుత్వం అని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా శాంతిపురం మండలం పరిధిలో పర్యటించారు. అబకల దొడ్డి పంచాయతీ కాకర్ల వంక గ్రామంలో గత తెలుగుదేశం ప్రభుత్వం రోడ్లు వేయిస్తే ఆ రోడ్లపై గుంతలు పడితే తట్టెడు మన్ను కూడా వేయాలని దుస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని విమర్శించారు. వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్, ఎమ్మెల్సీ భరత్ తరచూ కుప్పంకు చంద్రబాబు ఏమి చేశారని ప్రశ్నించడం మానేసి గత అభివృద్ధిని కొనసాగించాలని హితువు పలికారు. ఎమ్మెల్సీ భరత్ కు





చిత్తశుద్ధి ఉంటే కాకర్ల వంక గ్రామంలో సిసి రోడ్లు వేసి నిరూపించుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో ప్రవేశపెట్టిన శ్రమదానం కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించిన ఈ రోడ్డును బాగు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలుగు తమ్ముళ్లకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు చేయి చేయి కలుపుతూ కాకర్లవంక గ్రామంలోని రోడ్లపై పడి ఉన్న గుంతలను పుడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శ్రమదానం కార్యక్రమంలో తమ గ్రామ రోడ్డును బాగు చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

**ఐదేళ్లుగా కుప్పం ప్రజలు పడుతున్న కష్టం కనిపించదా:** కుప్పం ప్రాంతానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏమి చేశారంటూ విమర్శించే వైఎస్ఆర్సిపి నాయకులకు ఐదేళ్లుగా కుప్పం ప్రజలు పడుతున్న అవస్థలు కనిపించడం లేదా అని ఎమ్మెల్సీ డా.కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. ప్రజల సౌకర్యార్థం శాంతిపురం మండలం నుండి కేజీఎఫ్ కు కనుమలదొడ్డి మీదుగా డబుల్ రోడ్డు వేస్తే.. నెలల తరబడి రోడ్డుపై పడిన గుంతలు పూడ్చలేని వైసిపి ప్రభుత్వం అంటూ విమర్శించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు ను విమర్శిస్తున్న వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ భరత్ కు శాంతిపురం మండలం కనుమల దొడ్డి రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత, ఈ గుంట కారణంగా ప్రజలు పడుతున్న అవస్థలు కనిపించకపోవడం విడ్డూరమన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి డబల్ రోడ్డును మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేయిస్తే, వైసిపి నాయకులు అక్రమ గ్రానైట్ తరలించి రోడ్డు దుస్థితికి చేరుకునేలా చేశారన్నారు. ఈ గుంట కారణంగా ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు గురై న సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ గుంత కారణంగా ఎవరికైనా ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు పూర్తిగా వైసిపి ప్రభుత్వాన్నిదేనని అన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేయండి

**- కొటాల చంద్రశేఖర్ రెడ్డి**



**చంద్రగిరి, మేజర్న్యూస్:** డిసెంబర్ 4వ తేదీ నుంచి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చంద్రగిరి మండలంలో గడప గడపకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని, దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని చంద్రగిరి మండల కన్వీనర్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. చంద్రగిరి మండల పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందజేస్తుందని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేందుకు ఎమ్మెల్యే కుమారుడు హర్షిత్ రెడ్డి డిసెంబర్ నాలుగో తేదీ నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్లో మరో మూడు, నాలుగు నెలల్లో సాధారణ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. గడపగడపకు పాదయాత్రలో ప్రతి ఇంటికి అర్షిత్ రెడ్డిని తీసుకెళ్లి ప్రజా సమస్యలు పరిష్కారించాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, చంద్రగిరి పట్టణ అధ్యక్షుడు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బోస్ చంద్రారెడ్డి పసలు నాగరాజు, అగరాల దేవారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ వెంకటరత్నం, ఎంపీటీసీలు దెయ్యాల మాధవరెడ్డి, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, ఔరంగజేబు, అశ్వీని ప్రవీణ్ కుమార్, సర్పంచులు రూప రామ్మూర్తి, వెంకటయ్య, ప్రకాష్ రెడ్డి, నాయకులు బండారు హేమచంద్రారెడ్డి, నాగభూషణం, దేవరాజులు, మౌనిష్ రెడ్డి, పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కాణిపాకం గణనాధుని సేవలో బాల బ్రహ్మ నంద సరస్వతి నైమిషారణ్య పీఠం

**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి ని శ్రీ బాల బ్రహ్మ నంద సరస్వతి నైమిషారణ్య పీఠం హిందూధర్మిక సేవా సమితి శ్రీకాకుళం జిల్లా, ఇచ్చాపురం వారు దర్శించుకున్నారు. స్వామివారి సదర్శనార్థ విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి,అర్చకులు,వేదపండితులు ఘనంగా స్వాగతం పలికారు. తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ చేతులు మీద గా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో, ఆలయ సూపర్డెంట్ కోదాడపాణి, టెంపుల్ ఇన్ స్పెక్ట్ ర్. విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత తో పాటు వ్యక్తి గత శుభ్రత తప్పనిసరి

**హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి**

**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** విద్యార్థులు పరిసరాల శుభ్రత తో పాటు వ్యక్తి గత శుభ్రత తప్పనిసరిగా ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రి తెలిపారు. బుధవారం వైద్యాధికారి గారి ఆదేశానుసారము బైరెడ్డిపల్లి హైస్కూల్ నందు తమ సిబ్బంది తో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య విద్య బోధిస్తూ నులిపురుగుల నివారణ, రక్తహీనత, పోషకాహార లోపం ను నివారించుట కొరకు చేతులు శుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ పోషకాహారమును తిన్న ఎడల వ్యాధినిరోధక శక్తి పెరుగును తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఆరుబయట మలవిసర్జన చేయరాదని మరుగుదొడ్లు వాడాలని తెలిపారు మరియు బేటి బచావో బేటి పడావో అంటూ అమ్మాయిలు కష్టపడి చదువుకొని సానుకూల దృక్పథంతో ఉండాలని బాల్య వివాహములు వలన వచ్చే అనర్థాలను వివరించారు. మంచి చెడు స్పర్శ ,చట్టం పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం టీచర్లు ఆశలు పాల్గొన్నారు

## నేడు కనకదాస జయంతి మహోత్సవం

**జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి, ఎస్.కె. రబ్బానీ భాష**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** సంచాలకులు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఆంధ్రప్రదేశ్ విజయవాడ వారి ఆదేశాల మేరకు, కనకదాస జయంతి మహోత్సవం 30 వ తేదీన ఉదయం 10:30 గం.నిలకు కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం చిత్తూరు వివేకానంద భవనం 2వ అంతస్తు నందు సమావేశ మందిరములో కనకదాస చిత్రపటమునకు పుష్ప మాలంకరణతో అంజలి ఘటించు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, కావున జిల్లాలోని కురుబ కులస్తులు ప్రజలు తప్పక విచ్చేసి జయప్రదం చేయవలసిందిగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికారత అధికారి, ఎస్.కె. రబ్బానీ భాష ,చిత్తూరు వారు ఒక ప్రకటన లో తెలిపారు.

## బ్యాంకు పథకాలపై అవగాహన కార్యక్రమం



**బైరెడ్డి పల్లి మేజర్ న్యూస్**

ది చిత్తూరు జిల్లా సహకార బ్యాంకు బైరెడ్డి పల్లె బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో బుధవారం లక్కనపల్లి గ్రామపంచాయతీ నందు ఆర్థిక అక్షరాస్యత ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కర్నూల్ కళాజాత వారు బ్యాంక్ స్కీమ్స్ గురించి క్రాఫ్ లోన్ గురించి గోల్డ్ లోన్ గురించి ముఖ్యంగా సామాజిక భద్రత పథకాలు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన అటల్ పింఛన్ యోజన నగదు రహిత లావాదేవీలపై ఘర్ ఘర్ కెసిసి అభయనంటూ జీరో అకౌంట్ పై మాటల ద్వారా పాటల ద్వారా మ్యాజిక్ షో ద్వారా కళాజాత ద్వారా లబ్ధిదారులు కు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ సుబ్రహ్మణ్యం బ్యాంక్ స్టాఫ్ సిబ్బంది కళాజాత బృందం సభ్యులు విజయ్ మెజీషియన్ ప్రేమ్ కుమార్ డప్పు ప్లేయర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆదర్శం గా నిలుస్తున్న మహిళా రైతు

**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండలం లోని వెంగంవారిపల్లి పంచాయితీ, కడతట్లపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి ప్రకృతి వ్యవసాయంలో దూసుకోపోతున్నది. ఈమెను ఆదర్శంగా తీసికొని ఎంతో మంది రైతులు ప్రకృతి సేద్యంపై మక్కువ చూపుతున్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మహిళ రైతు వరలక్ష్మి ,గత 6 సంవత్సరాలుగా ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ కూరుగాయాలు పంటలు వేసి మార్కెట్ కు తరలిస్తున్నది. తన పొలంలో 20 రకాల అంతర, బాహ్య పంటలను సాగు చేస్తున్నది. అన్ని రకాల కూరగాయలు పండిస్తున్నట్లు తెలిపారు. ప్రకృతిలో దొరికే ఆకులతో జీవామృతం తయారుచేసి పిచికారీ చేస్తున్నది. రసాయన ఎరువులను వాడకుండా సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేస్తూ మంచి దిగుబడి పంటలను తీస్తున్నది. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంకు అందరు రైతులు మొగ్గు చూపాలని కోరారు. కూరగాయ తోటలకు పిచికారీ చేయాలంటే వేపాకు, ఆవు మూత్రం వంటివి ఊరబెట్టి మరుసటి రోజు వీటిని తోటలపై పిచికారీ చేస్తే తోటకు పట్టిన చీడ తొలగి తాజాగా ఆకులు కనిపిస్తాయి. పంట దిగుబడి హెపుగా వస్తుంది. ప్రకృతి వ్యవసాయంచేయడం వల్ల తక్కువ ఖర్చు,మిన్న ఆరోగ్యం లభించును. పండిన పంటలను మార్కెట్ కు తరలిస్తే వీటి రేట్లు కూడ అధికంగా పొందునని తెలిపారు. రోజు మార్కెట్ కు తరలించే ఏ టి ఎం పంటలు కూడ ఉన్నాయి. వీటిలో ఎర్ర ముల్ల%శీ%గి,బీట్రూట్, క్యారేట్, వంటి పంటలు కూడా ఉన్నాయి. ప్రకృతి వ్యవసాయం చేస్తే రైతులకు నష్టం ఉండదని తెలిపారు

## ప్రజా సంక్షేమ జగనన్న పాలన

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పాలనను అందించి సంక్షేమ సారథిగా నిలిచారని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సూచనలు మేరకు బుధవారం 14వ వార్డులో ఆంధ్రప్రదేశ్ కి మళ్ళీ జగనన్న ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పట్టికను ఆవిష్కరించి పార్టీ జెండాను డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగనన్న నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఆయన వివరించి, ప్రజలకు చేకూర్చిన లబ్ది ని తెలియజేశారు. జగనన్న పాలన మళ్లీ రావాలని ప్రజలు జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కార్పొరేటర్ కోటూరు ఆంజనేయులు, టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రాపూరు ప్రసాద్, నందకుమార్, శివారెడ్డి, యూత్ నాయకులు కోటూరు శశి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాణిపాకం ఆలయంలో సరస్వతి నై మి షారణ్య పీఠం వారిచే వైభవంగా ప్రవచనములు



**ఐరాల,(మేజర్ న్యూస్) :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ప్రధాన ఆలయంలో స్వామి వారి కళ్యాణ వేదిక నందు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం కు చెందిన బాల బ్రహ్మ నంద సరస్వతి నై మిషారణ్య పీఠం హిందు ధార్మిక సేవా సమితి వారిచే బుధవారం వైభవంగా ప్రవచనములు నిర్వహించారు. ఈకార్యక్రమములో ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు ,ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి,వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## నేడు తిరుమలకి విచ్చేయనున్న మాజీ సీఎం చంద్రబాబు

**రేణిగుంట మేజర్ న్యూస్:** నేడు తిరుమల శ్రీవారి దర్శనార్థం తిరుమలకి విచ్చేయనున్న మాజీ ముఖ్యమంత్రి టీడీపి అధినేత నారా చంద్రబాబు నాయుడు. ఈ మధ్యాహ్నం హైదరాబాద్ నుండి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకొని అక్కడ నుండి విమానంలో సాయంత్రం 3:50 రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చెరుకొని ఇక్కడ నుండి రోడ్డు మార్గాన తిరుమల చేరుకొని శుక్రవారం ఉదయం స్వామివారిని దర్శించుకొనున్నారు.